
4లో

**యువత తలచుకుంటే అద్భుతాలు**

**రోజ్‌గార్ మేళా కార్యక్రమంలో కిషన్ రెడ్డి**

RNI NO:Title-Code:-TELTEL02102

# జర్నలిస్ట్ వార్త

తెలుగు దిన పత్రిక

అనుక్షణం ప్రజల పక్షం...

WANTED
రిపోర్టర్లు కావలెను
జర్నలిస్ట్ వార్త
దిన పత్రికలో పని చేయుటకు
తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని
అన్ని జిల్లా,మండల,కేంద్రాలకు రిపోర్టర్లు కావలెను
జర్నలిస్ట్ వార్త JV NEWS
ఎడిటర్: బిర్రు కరుణాకర్
Cell:9701249103

సంపుటి - 1 సంచిక - 276 బుధవారం 30 అక్టోబర్ 2024 ఎడిటర్ : బిర్రు కరుణాకర్ పేజిలు -5 వెల - 5/-

Published From Warangal : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

## పగడ్బందీగా సమగ్ర కుటుంబ సర్వే



**ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క**

**జిల్లా కలెక్టర్లకు దిశానిర్దేశం..**

**వీడియో కాన్ఫరెన్స్ ద్వారా డిప్యూటీ సీఎం సమీక్ష**

హైదరాబాద్ అక్టోబర్ 29,(జర్నలిస్ట్ వార్త): రాష్ట్రంలో వొచ్చే నెల 6వ తేదీ నుంచి సామాజిక, ఆర్థిక, కుల గణన సర్వే చేపట్టాలని నిర్ణయించినట్లు ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క వెల్లడించారు.సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వేలో అన్నింటినీ చేర్చాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు.మిగతా 2లో...

# మూసీపై ముందడుగే

## నవంబర్ 1న మూసీ ప్రాజెక్ట్‌కు శంకుస్థాపన చేస్తాం

- దీపావళి ముందు జన్వాడలో సారాబుడ్లు
- మద్యంతో కేటీఆర్ దీపావళి వేడుకలు
- దావత్ అయితే క్యాసినో కాయిన్స్ ఎలా వచ్చాయి
- తప్పు చేయకుంటే రాజ్ పాకాల ఎందుకు తప్పించుకున్నారు
- సమయం వచ్చినప్పుడు మూసీ ప్రాంతంలో పాదయాత్రచేస్తా
- మల్లన్న సాగర్ నుంచి హిమాయత్ సాగర్‌కు నీటి తరలింపు
- త్వరలోనే టెండర్లు పిలిచి పనులు ప్రారంభిస్తాం
- హైడ్రావల్ల రియల్‌ఎస్టేట్ పడిపోయిందన్న వాదన తప్పు
- దేశ వ్యాప్తంగా రియల్ ఎస్టేట్ రంగంలో స్తబ్దత
- 10 నెలల్లో 50వేల ఉద్యోగాలు ఇచ్చిన ఘనత మాది
- అణచివేతతో ప్రజాగ్రహాన్ని మూటగట్టుకోలేను
- విచారణ విషయంలో కక్షసాధింపు ఉండదు
- మీడియాతో చిట్‌చాట్‌లో సిఎం రేవంత్ రెడ్డి స్పష్టీకరణ

2లో.

ఇక ముందడుగే. వెనుకడుగు వేసేది లేదు. పైసా ఖర్చు లేకుండా ప్రైవేటు భాగస్వామ్యంతో పనిచేస్తాం. ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన ఐదు సంస్థల కన్సార్టియంకు మూసీ ప్రాజెక్టు డీపీఆర్ తయారీ బాధ్యతలు అప్పగించాం. రివర్ బెడ్ ఆర్థికంగా ఎలా ఉపయోగపడుతుందనే కోణంలో, అన్ని సాధ్యాసాధ్యాలకు సంబంధించిన అంశాలతో 18 నెలల్లో ఈ డీపీఆర్ వస్తుంది. ప్రభుత్వ, పీపీటీ, హైబ్రిడ్.. ఈ మూడు పద్ధతుల్లో వస్తుంది. దీని ఆధారంగా ప్రపంచంలోనే మేలైన మోడల్‌ను ఎంచుకుని మూసీ పునరుజ్జీవ పనులకు శ్రీకారం చుడతాం..' అని సీఎం తెలిపారు.



## 70 ఏళ్లు పైబడ్డ వారికి ఆయుష్మాన్ భారత్

**పథాకాన్ని ప్రారంభించిన ప్రధాని మోడీ**

**ఢిల్లీ, బెంగాల్లో అమలు చేయకపోవడంపై విచారం**

అక్టోబర్ 29,(జర్నలిస్ట్ వార్త): దేశవ్యాప్తంగా 70 ఏళ్లు పైబడిన వారందరికీ రూ.5 లక్షల ఉచిత ఆరోగ్య బీమా సదుపాయం అందుబాటులోకి వచ్చింది. 'ఆయుష్మాన్ భారత్ ప్రధానమంత్రి జన్ ఆరోగ్య యోజన' కింద తీసుకొచ్చిన ఈ సదుపాయాన్ని ప్రధాని నరేంద్రమోదీ మంగళవారం ప్రారంభించారు. ధన్వంతరి జయంతి, తొమ్మిదో ఆయుర్వేద డే సందర్భంగా ఈ పథకానికి ప్రధాని మోదీ శ్రీకారం చుట్టారు. కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జేపీ నడ్డా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆరోగ్య రంగానికి సంబంధించిన పలు అభివృద్ధి కార్యక్రమాలతో పాటు, గర్భిణులు, చిన్నారుల వ్యాక్సినేషన్ కోసం ఉద్దేశించిన



యూ-విన్ పోర్టల్ ను కూడా ఈ సందర్భంగా ప్రారంభించారు. దేశవ్యాప్తంగా ఆరు కోట్లమంది సీనియర్ సిటిజన్లకు ఈ పథకం ద్వారా లబ్ధి చేకూరుతుందని అంచనా. ఆయుష్మాన్ కార్డు ఉన్న వృద్ధులు కుటుంబ ప్రాతిపదికన ఏటా రూ.5 లక్షల వరకు వైద్య సదుపాయం పొందుతారు. మిగతా 2లో

## మళ్లీ తెరపైకి ఈకార్ రేసింగ్



- నిధుల కేటాయింపుపై ఎసిబికి మున్సిపల్‌శాఖ ఫిర్యాదు
- విచారణకు అనుమతి ఇవ్వాలని కోరుతూ ప్రభుత్వానికి ఎసిబి లేఖ
- నిబంధనలు పాటించకుండా నిర్వహణ సంస్థకు రూ.55కోట్ల చెల్లింపుపై ఆరోపణలు
- ఒప్పందాన్ని అతిక్రమించడంతోనే ఈకార్ రేసింగ్ సీజన్–10 రద్దు
- సీనియర్ ఐఎఎస్ చుట్టూ బిగుసుకుంటున్న ఉచ్చు

**హైదరాబాద్ అక్టోబర్ 29,(జర్నలిస్ట్ వార్త):** నగరం లో నిర్వహించిన ఫార్ములా ఈ-కార్ రేస్ వివాదం మరోసారి తెరపైకి వచ్చింది. ఫార్ములా ఈ- కార్ రేసింగ్ నిధుల కేటాయింపులపై మున్సిపల్ శాఖ ఎసిబికి ఫి ర్యాదు చేసింది. ఈ వ్యవహారంపై విచారణ జరపాలని అభ్యర్థించింది.నిధుల బదలాయింపుపై విచారణ జరపాలని కోరింది. దీంతో దీనిపై విచారణకు అ నుమతి కోరుతూ ఎసిబి ప్రభుత్వానికి లే ఖ రాసింది. నిబంధనలు పాటించ కుం డా ఎమ్‌ఏయూడీ నిర్వహణ సంస్థ ఎఫ్‌ఈఓకు రూ. 55కోట్ల చెల్లింపులు జరిగా యి. ఒప్పందంలో పేర్కొన్న అంశాలు పాటించక పోవడంతో ఫార్ములా ఈ కా ర్ రేసింగ్ సెషన్ -10 రద్దు అయ్యింది. బోర్డు, ఆర్థిక శాఖ నుంచి ముందస్తు అ నుమతి లేకుండానే రూ.55 కోట్లు విదేశీ సంస్థకు నిధుల చెల్లింపులు జరిగాయి. కాగా గత ఏడాది ఫిబ్రవరి-11న హైదరాబాద్‌లో హుస్సేన్‌సాగర్ చుట్టూ ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన 2.8 కి.మీ. ట్రాక్‌లో మొదటి ఫార్ము లా -ఈ కార్ల పోటీ జరిగింది.

సీజన్ -9 ఫార్ములా -ఈ రేస్ నిర్వహణకు రూ.200 కోట్లు ఖర్చయింది. ఇందులో ఈవెంట్ నిర్వాహక సంస్థలైన గ్రీన్‌కో రూ.150కోట్లు, హైదరాబాద్ రేసింగ్ లిమిటెడ్ రూ.30 కోట్లు ఖర్చుచేశాయి. రహదారులు, ఇతర మౌలిక వసతులకు హెచ్‌ఎండిఏ రూ.20 కోట్లు ఖర్చు చేసింది.

మిగతా 2లో...

## డిసెంబర్‌లో మిగిలిన వారికీ రుణమాఫీ

**దీపావళి కానుకగా ఇందిరమ్మ ఇళ్లు**

**పత్తి తూకంలో మోసం చేస్తే తోక కట్ చేస్తాం**

**మంత్రిపొంగులేటి వెల్లడి**




ఖమ్మం,అక్టోబర్ 29,(జర్నలిస్ట్ వార్త): అర్హులైన రైతులందరికీ రుణమాఫీ చేస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి మరోమారు స్పష్టం చేశారు. మిగిలిన రైతులకు కూడా ఇది వర్తిస్తుందని అన్నారు. ఎవరైనా తమకు రుణమాఫీ జరగకుంటే అధికారులతో సంప్రదించాలని అన్నారు .మిగతా 2లో...



రేవంత్ రెడ్డి రుణమాఫీ అని చెప్పి పచ్చి మోసం చేశారని విమర్శించారు.రైతు బంధు కోసం ఊకుందామా ఉరికిద్దామా? వనపర్తిలో నిర్వహించిన రైతాంగ, ప్రజా నిరసన సదస్సులో హరీశ్‌రావు ప్రశ్నించారు.

2లో

## ఎనుముల కాదు.. ఎగవేతల రేవంత్ రెడ్డి

**ఇచ్చిన హామీలు అమలు చేయడంలో విఫలం**

**దేవుళ్లపై ఒట్టేసి..మాట తప్పితే రాష్ట్రానికి అరిష్టం**

**అన్ని వర్గాలను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం**

**వనపర్తి సభలో మాజీమంత్రి హరీష్ రావు విమర్శలు**

## జర్నలిస్ట్ వార్త కథనానికి స్పందన

**- మంచి నీటి కోసం మహిళల ఆందోళన**

**- స్పందించిన పంచాయతీ కార్యదర్శి**



**రాయపర్తి, అక్టోబర్ 29,(జర్నలిస్ట్ వార్త):** జర్నలిస్ట్ వార్త పత్రికలో ప్రచురితమైన మంచి నీటి కోసం మహిళల ఆందోళన అనే శీర్షిక పై మంగళవారం గ్రామ పంచాయతీ కార్యదర్శి వల్లే వినోద్ కుమార్ స్పందించారు. మండల కేంద్రంలోని కేసీఆర్ కాలని (డబుల్ బెడ్ రూమ్ గృహాల సముదాయం) లో గ్రామ పంచాయితీ సిబ్బంది ట్యాంకర్ ద్వారా నీటి సరఫరా అందించారు. ఈ సందర్భంగా కార్యదర్శి వెల్లె వినోద్ మాట్లాడుతూ త్రాగు నీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకుంటామని అన్నారు. డబుల్ బెడ్ రూమ్ కాలని వాసులు ప్రజా సమస్యపై స్పందించి, త్రాగునీటి సమస్యపై అధికారులు స్పందించేలా కృషి చేసిన జర్నలిస్ట్ వార్త పత్రికను అభినందనలు తెలుపుతున్నారు. ఇలాగే నిరంతరం ప్రజా సమస్యలపై నిజాయితీ గల కథనాలు ప్రచురిస్తూ, ప్రజల మన్ననలు పొందుతూ, ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షిస్తున్నారు.

# ఎనుముల కాదు.. ఎగవేతల రేవంత్ రెడ్డి



వనపర్తిఅక్టోబర్ 29,(జర్నలిస్ట్ వార్త):
నాపై ఎన్ని కేసులు పెట్టినా.. ఇచ్చిన హామీలను అమలు చేసేదాకా ముఖ్యమంత్రిని ఎగవేతల రేవంత్‌రెడ్డి అని పిలుస్తానని మాజీ మంత్రి, బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు స్పష్టం చేశారు. కొత్త పథకాలు రాలేదని.. పథకాలు బంద్ పెడుతున్నడని విమర్శించారు. బతుకమ్మ చీరెలు లేవు.. కేసీఆర్ కిట్లు లేవు.. చెరువుల్లో చేప పిల్లలు లేవు.. బీఆర్ఎస్ ప్రశ్నిస్తుంది కనుక ఆ మాత్రం అయినా చేస్తున్నారన్నారు. వరంగల్ డిక్లరేషన్‌లో అనేక హామీలు ఇచ్చారని.. ఒక్కటైనా అమలు అవుతుందా? అని ప్రశ్నించారు. అయితే, దేవుడి మీద ఒట్లు అడిగితే తిట్లు అంటూ విమర్శలు గుప్పించారు. తిట్లతో పాటు కేసులు కూడా పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ అంటేనే పోరాటాల గడ్డ, చంద్రబాబు, వైఎస్ మీద పోరాటం చేసినోళ్లమని గుర్తు చేశారు. వనపర్తిలో నిర్వహించిన రైతాంగ, ప్రజా నిరసన సదస్సులో హరీశ్‌రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదివేల మంది స్వచ్ఛందంగా తరలిరావడం చూస్తే రేవంత్ రెడ్డి ప్రభుత్వం మీద రైతులు ఎంత ఆగ్రహంగా ఉన్నారనే దానికి నిదర్శనమన్నారు. డిసెంబర్ 9న రుణమాఫీ చేస్తా అన్నడు చెయ్యలేదని.. పార్లమెంట్ ఎన్నికల్లో పంద్రాగస్టు వరకు చేస్తామని మాట తప్పారన్నారు. ఈయన చెబితే నమ్మరని దేవుళ్ల మీద ఒట్లు వేసిండని.. కురుమూర్తి, జోగులాంబ అమ్మవారు, లక్ష్మీనరసింహస్వామిపై ఒట్లు వేసి మాట తప్పారని హరీష్ రావు మండిపడ్డారు. రూ. 45వేలకోట్లని.. రూ. 29వేలకోట్లు అని.. రూ. 17వేల కోట్లు చేసినట్లుగా ప్రచారం చేశారన్నారు. సగం మందికి సైతం రుణమాఫీ కాలేదన్నారు. కేసీఆర్ అందరికీ రైతుబంధు ఇస్తే నిబంధనలు పెట్టి రుణమాఫీ ఎగవేశారన్నారు. పాలకుడు దేవుళ్లపై ఒట్లుపెట్టి మాట తప్పితే రాష్ట్రానికి అరిష్టం అవుతుందని తాను దేవుడి దగ్గరకి వెళ్లానన్నారు. ప్రజల్ని కాపాడు.. పాపాత్ముడిని క్షమించమని వేడుకున్నానన్నారు. దానికి కూడా నా మీద కేసులు పెట్టారన్నారు. మోసం చేసినవు నీ పేరు ఏనుముల రేవంత్ రెడ్డి కాదు ఎగవేతల రేవంత్ రెడ్డి అన్నానన్నారు. పది నెలలు అయ్యింది మేనిఫెస్టోలో చెప్పినవి అమలు చేయలేదు అంటే బేగంబజార్ పోలీస్‌స్టేషన్‌లో కేసులు పెట్టారన్నారు. బిడ్డా రేవంత్ రెడ్డి నువ్వు నా మీద ఎన్ని కేసులు పెట్టినా.. నీ హామీలు అమలు చేసేదాకా నిన్ను ఎనుముల రేవంత్ రెడ్డి కాదు, ఎగవేతల రేవంత్ రెడ్డి అని పిలుస్తానని స్పష్టం చేశారు. రైతుబంధు, రుణమాఫీ, బీమా పేరిట రూ. 1.50లక్షల కోట్లు కేసీఆర్ రైతులకు ఇచ్చిండు కానీ రేవంత్ రెడ్డి రుణమాఫీ అని చెప్పి పచ్చి మోసం చేసిండు. అన్ని పంటలకు బోనస్ అని చెప్పి, సన్నాలకు అని మాట తప్పాడు డెడ్‌లైన్, పేపర్ హెడ్‌లైన్ మారినయన్నారు.

గతంలో వనపర్తిని వలసల వనపర్తి అనేవారని.. బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చాక బుద్దారం బ్రాంచ్ కెనాల్, ఘనపురం తవ్వించామన్నారు. కేసీఆర్‌తో వలసల వనపర్తిని వరికోతల వనపర్తి అయ్యిందన్నారు. ఇంజినీరింగ్ కాలేజీ, మెడికల్ కాలేజీ, నర్సింగ్ కాలేజ్ తెచ్చారన్నారు. వనపర్తిని సరస్వతి నిలయం చేసింది నిరంజన్ రెడ్డేనన్నారు. జీవో29 తెచ్చి ఎస్సీ, ఎస్టీలకు ఉద్యోగాలు రాకుండా చేస్తున్నడు అన్యాయం అంటే పిల్లల ఈపులు పగల కొడుతున్నడని అన్నారు. ముఖ్యమంత్రిగా సమస్యలు పరిష్కరించడంలో ఫెయిల్ అయ్యారని.. పిల్లల ఫీజు రీయింబర్స్‌మెంట్ డబ్బులు ఇవ్వడం లేదన్నారు. రైతులు ఎన్నో ఇబ్బందుల్లో ఉన్నారు. అన్ని వర్గాలు ఇబ్బందుల్లో ఉన్నారన్నారు. కరెంట్ బిల్లులు పెంచవద్దని కోట్లడితే పెంచలేదని అన్నారు. బీఆర్ఎస్ పోరాటం వల్లనే ఇది సాధ్యమైందన్నారు. అసెంబ్లీలో కాంగ్రెస్ మెడలు వంచి రైతుబంధు ఇప్పిస్తానన్నారు. మహిళలకి 2500 మహాలక్ష్మి, ఆటో డ్రైవర్లకు, వ్యవసాయ కూలీలకు చెప్పినట్లు హామీలు ఇవ్వాలన్నారు. అక్రమ కేసులకు భయపడేది లేదన్నారు. తెలంగాణ భవన్‌లో లీగల్ సెల్ ఏర్పాటు చేశామన్నారు. 480 మందికి స్టే తెచ్చామన్నారు. అక్రమ కేసులు పెడుతూ కొందరు పోలీసులు అతిగా వ్యవహరిస్తున్నారని.. వారి పేర్లు డైరీల్లో రాసిపెడుతున్నామని హరీష్‌రావు హెచ్చరిం చారు. సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హమీలు నెరవేర్చేవరకు వదిలిపెట్టమని హెచ్చరించారు. ఢిల్లీకి మూటలు పంపేందుకు..లక్షా 50 వేల కోట్ల రూపాయలతో మూసీ సుందరీకరణకు డబ్బులిచ్చే సీఎం రేవంత్‌రెడ్డికు రైతులకు రైతుభరోసా ఇచ్చేందుకు నిధులు లేవా అని హరీష్‌రావు నిలదీశారు. పత్తి రైతులకు మద్దతు ధర లేక రైతులు అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో రేవంత్ ప్రభుత్వం మెడలు వంచుతామని హరీష్‌రావు వార్నింగ్ ఇచ్చారు. మహిళలకు కాంగ్రెస్ ప్రభుత్వం రూ. 25 వేల బాకీ పడిందని అన్నారు. పోరాటాలతోనే సమస్యల పరిష్కారం జరుగుతుందని స్పష్టం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పాలని హరీష్‌రావు పిలుపునిచ్చారు.

# మళ్లీ తెరపైకి ఈకార్ రేసింగ్

(మొదటి పేజి తరువాయి)
ఇది విజయవం తం కావడంతో 2024 ఫిబ్రవరి 10న మరోసారి (సెషన్–10) నిర్వ హిం చేందుకు ఫార్ములా –ఈ ఆపరేషన్ (ఎఫ్ఈవో) తో ఎంఏయూ డీ 2023 అక్టోబరులో ఒప్పందం కుదుర్చుకుంది. ఇందుకు హెచ్ఎండీఏ రూ. 55 కోట్లు ఎఫ్ఈవోకు చెల్లించింది. ఈ ఈవెంట్‌కు రాష్ట్ర ప్రభుత్వం కేవలం ఫెసిలిటేటర్‌గా ఉండి ఖర్చంతా ప్రైవేటు సంస్థలైన గ్రీన్కో, ఫార్ములా –ఈనే భరించాల్సి ఉంది. కానీ గత సీజన్‌లో ప్రధాన భాగస్వామిగా ఉన్న గ్రీన్కో సంస్థను తొలగించి దానిస్థానంలో రాష్ట్ర ప్రభుత్వం ఉండేలా సీనియర్ ఐఏఎస్ ఒకరు సొం త నిర్ణయం తీసుకున్నారు. ఆ సమయంలో రాష్ట్రంలో ఎన్నికల కోడ్ అమల్లో ఉంది. అటు ప్రభుత్వ పెద్దలకు తెలియకుండా, ఎన్నికల సంఘం అనుమతి తీసుకోకుండా, కనీసం ఆ ర్థికశాఖ దృష్టికి తీసుకెళ్లకుండానే ఆ ఉన్నతాధికారి ఈవెంట్ నిర్వహణకు హెచ్ఎండిఏ నుంచి రూ. 55కోట్లు ముందస్తు చెల్లింపులు చేశారు. ఎన్నికల్లో బిఆర్ఎస్ ఓడిపోయి డిసెంబర్‌లో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. ఒప్పందంలో పేర్కొన్న అంశాలను పాటించకపోవడంతో తాము హైదరాబాద్ రేస్ నుంచి తప్పుకొంటున్నట్లు అదే నెలలో ఎఫ్ఈవో ప్రకటించింది. అనంతరం 'సెషన్–10' రద్దయిం ది. ఫిబ్రవరి 10న ఈవెంట్ జరిగి ఉంటే హెచ్ఎండిఏపై రూ. 200 కోట్ల భారం పడేది. కానీ, ఇంతలో విషయం బయటపడ డంతో ప్ర భుత్వం సీరియస్ అయ్యింది.ఫార్ములా–ఈ రేసుపై చట్టవిరుద్ధంగా నిర్ణయం తీసుకున్న అధికారికి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నోటీసులు కూడా జారీ చేశారు. తాజా పరిణామాల నేపథ్యంలో ప్రభుత్వ స్పందన ఏ విధంగా ఉంటుందనే దానిపై సర్వత్రా ఆసక్తి నెలకొంది.

# 70 ఏళ్లు పైబడ్డ వారికి ఆయుష్మాన్ భారత్

(మొదటి పేజి తరువాయి)
దీనికింద దరఖాస్తు చేసుకున్న వృద్ధులకు కొత్త కార్డులు అందిస్తారు. ఇప్పటికే ఆయుష్మాన్‌భారత్ పరిధిలో ఉన్న వృద్ధులకు ఇప్పుడు రూ. 5 లక్షల అదనపు కవరేజీ లభిస్తుంది. కుటుంబంలో 70 ఏళ్లపైబడిన వారు ఇద్దరు ఉంటే వారికి సగం, సగం ప్రయోజనం వర్తిస్తుంది. ప్రైవేటు వైద్యఆరోగ్య బీమా, కార్మిక రాజ్య బీమా కింద ప్రయోజనం పొందుతున్నవారూ ఈ రూ. 5 లక్షల ప్రయోజనం పొందొచ్చు. పథకంలో లబ్ది పొందేందుకు పీఎంజేఏవై
పోర్టల్ లేదా ఆయుష్మాన్ యాప్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు. ఆయుష్మాన్ కార్డు సిద్ధమైన తర్వాత అధికారిక ఆమోదం లభించిన వెంటనే బీమా కార్డును డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. ఆధార్‌లో నమోదైన వయసు ఆధారంగా దరఖాస్తు చేసుకోవచ్చు. ఈ సందర్భంగా ప్రధాని మోడీ మాట్లాడుతూ ..రాజకీయ ప్రయోజనాలను ఆశించే ఆయుష్మాన్ భారత్ హెల్త్ ఇన్సూరెన్స్ స్కీమ్ ను ఢిల్లీ , పశ్చిమబెంగాల్ ప్రభుత్వాలు అమలు చేయడం లేదని అన్నారు. ఢిల్లీ, పశ్చిమబెంగాల్‌లో 70 ఏళ్లు దాటిన వారికి సేవలందించ లేకపోతున్నందుకు వారికి తాను క్షమాపణలు చెప్పుకుంటున్నానని అన్నారు. ఆయుష్మాన్ యోజనలో ఆ రెండు రాష్ట్ర ప్రభుత్వాలు చేరలేదనీ, రాజకీయ వృత్తికి సంబంధించిన అడ్డుగోడల కారణంగా వారికి తాను సేవ చేయలేకపోతున్నానని ఆవేదన వ్యక్తం చేశారు. సొంత ప్రజల ప్రయోజనాలను రాజకీయాల కోసం పణంగా పెట్టడం మానవత్వం అనిపించుకోదని హితవు పలికారు. వైద్య చికిత్స కోసం ఇళ్లు, భూములు, నగలు అమ్ముకున్న సందర్భాలు గతంలో చాలానే ఉండేవని, తీవ్రమైన వ్యాధుల విషయంలో అయితే చికిత్సకు అయ్యే ఖర్చు వింటేనే పేద ప్రజలు వణికిపోయే పరిస్థితి ఉండేదని ప్రధాని అన్నారు. పేద ప్రజలను వైద్యం చేయించుకోలేని నిస్సహాయత నుంచి బయటకు తీసుకురావాలనే ఆలోచన నుంచే ఆయుష్మాన్ బారత్ పథకం పుట్టిందని చెప్పారు.

## డిసెంబర్‌లో మిగిలిన వారికీ రుణమాఫీ

(మొదటి పేజి తరువాయి)
ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం లో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా మీడియాతో మంత్రి మాట్లాడారు. డిసెంబర్‌లోపే రూ. 13 వేల కోట్ల రుణమాఫీ అమలు చేస్తాం అని అన్నారు. అర్హత ఉన్న పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లను దీపావళి కానుకగా ఇవ్వబోతున్నాం. నాడు రాజశేఖర్ రెడ్డి ఉన్నప్పుడు ఎలా ఇళ్లు కట్టించారో ఇప్పుడూ అలాగే ఇస్తాం అని హామీ ఇచ్చారు. రైతులు తీసుకొచ్చిన పత్తిలో కోత విధిస్తే సహించేది లేదని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. వేబ్రిడ్జి కాటాలో తేడా వస్తే మిల్లు సీజ్ చేయిస్తామని హెచ్చరించారు. ఈ సంవత్సరం అధిక వర్షాలతో రైతులు పత్తి పంట నష్టపోయారు. అయితే రైతులకు నష్టం రాకుండా తొమ్మిది సీసీఐ కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశామని మంత్రితెలిపారు. ఇది రైతు పక్షపాత ప్రభుత్వం. వారికి ఎక్కడా ఇబ్బంది కలగకూడదని విప్లవాత్మక మార్పులు చేశాం. ఇప్పటికే రూ. 18వేల కోట్ల రుణమాఫీ చేశాం. రుణమాఫీపై ప్రతిపక్షాలు కారుకూతలు కూస్తున్నాయి. సన్నరకం వడ్లకు రూ. 500 బోనస్ ఇస్తామని చెప్పాం.. ఇవ్వబోతున్నాం. ధాన్యంలో తేమ శాతం కోసం ఎండబెట్టుకుని తీసుకెళ్లాలి. సీసీఐ నిబంధనల ప్రకారం రైతులు పత్తిని తీసుకురావాలి. కొనుగోలు కేంద్రాల వద్ద సమస్యలను రెవెన్యూ అధికారుల దృష్టికి తీసుకురావాలి. రైతులు ఫిర్యాదు చేస్తే అధికారులపై చర్యలు తీసుకుంటాం. అన్నదాతలకు ఎక్కడా నష్టం కలగకుండా చూడాలి. వారి అవసరాలు, కష్టాలు తీర్చాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని పొంగులేటి అన్నారు.

# పగడ్బందీగా సమగ్ర కుటుంబ సర్వే

(మొదటి పేజి తరువాయి)
మంగళవారం సచివాలయం కేంద్రంగా జరిగిన అన్ని జిల్లా కలెక్టర్ల వీడియో కాన్ఫరెన్స్ లో ఉప ముఖ్యమంత్రి భట్టి ఖమ్మం జిల్లా నుంచి పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి మాట్లాడుతూ.. భారత రాజ్యాంగం మన సమాజంలో సమానత్వాన్ని సాధించడం లక్ష్యంగా పెట్టుకుందని, ఆ లక్ష్యం మేరకు రాష్ట్రంలో వివిధ జాతుల సామాజిక, ఆర్థిక, విద్య, రాజకీయ స్థితిగతులను తెలుసుకోవాల్సిన అవసరముందని, అప్పుడే మనం మన సమాజంలో సమానత్వం కోసం విధానాలను రూపొందించగలమని అన్నారు. రాష్ట్రంలో సామాజిక సర్వే ఈ ఉదాత్తమైన లక్ష్యాన్ని సాకారం చేసుకుంటుందని పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్లు సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని ఆయన ఆదేశించారు. ఎన్యుమరేటర్లుగా ఉపాధ్యాయుల సేవలను వినియోగించుకోవాలని సూచించారు. వ్యక్తిగతంగా పర్యవేక్షించించడం, ప్రతి ఎన్యుమరేటర్‌కు ఎన్యుమరేషన్ బ్లాక్ మ్యాప్, గృహ సర్వే షెడ్యూల్, ఎన్యూమరేటర్స్ మాన్యువల్ అందే విధంగా చూసుకోవాలని చెప్పారు.ఎన్యుమరేటర్లకు సమర్థవంతంగా శిక్షణ ఇవ్వాలని, వారికి కేటాయించిన సర్వే షెడ్యూల్‌లో చేర్చబడిన 50 ప్రశ్నలపై పూర్తి అవగాహన ఉండే విధంగా జిల్లా కలెక్టర్లు వారికి శిక్షణ ఇవ్వాలని ఉప ముఖ్యమంత్రి సూచించారు. ఎన్యూమరేటర్లు ముందుగా ఇంటి జాబితాను పూర్తి చేసి, పాఠశాల వేళల తర్వాత ప్రతిరోజూ 5–7 ఇళ్లను సందర్శించడం ద్వారా ఇంటి షెడ్యూల్‌ను ప్రారంభించాలని, సర్వేలో నిర్వహణను పటిష్టంగా చేపట్టి నాణ్యమైన అవుట్‌పుట్ పొందడానికి అవసరమైన సమయాన్ని కేటాయించాలని ఆయన పేర్కొన్నారు. ఎన్యుమరేటర్లు, సూపర్‌వైజర్లు, ఇతర సిబ్బందికి ఆకర్షణీయమైన వేతనం చెల్లించాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు ఆయన తెలిపారు. సర్వే ను నిర్వహించడంలో క్షేత్ర స్థాయిలో గ్రామాలు, పట్టణాలను సందర్శించాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. సర్వే నిర్వహణపై ప్రతి రోజు పర్యవేక్షక సిబ్బందితో సమీక్ష నిర్వహించాలని అన్నారు. సర్వే గురించి టామ్ టామ్ బీట్ ద్వారా ప్రతి గ్రామంలో ప్రకటించాలని అన్నారు. సామాజిక కుల గణనను ప్రచారం చేయడానికి మీడియాను సమర్థవంతంగా ఉపయోగించాలని ఉప ముఖ్యమంత్రి పేర్కొన్నారు. ఈ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్లను ఆదేశించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో వివిధ జిల్లాల కేంద్రాల నుంచి మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి, దామోదర్ రాజనర్సింహ, పొన్నం ప్రభాకర్, డి. అనసూయ (సీతక్క), జూపల్లి కృష్ణారావు, తుమ్మల నాగేశ్వరరావు పాల్గొన్నారు. సచివాలయం నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ఆర్థిక శాఖ ముఖ్యకార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, ఉప ముఖ్యమంత్రి స్పెషల్ సెక్రటరీ కృష్ణ భాస్కర్, సమాచార, పౌర సంబంధాల శాఖ ప్రత్యేక కమిషనర్ ఎస్. హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# మూసీపై ముందడుగే



హైదరాబాద్ అక్టోబర్ 29,(జర్నలిస్ట్ వార్త):
దీపావళి అంటే ఎవరైనా చిచ్చుబుడ్లు కాలుస్తారు. కానీ, జన్వాడ ఫామ్‌హౌస్‌లో మాత్రం సారాబుడ్లు బయటికొచ్చాయి. అనధికార విదేశీ మద్యంతో కేటీఆర్ దీపావళి జరుపుకొంటున్నారా? జన్వాడ ఫామ్‌హౌస్‌పై భారాస కట్టుకథలు హాస్యాస్పదం. ప్రభుత్వం చేసే మంచి పనులకు మీడియా సహకరించాలి..అని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. మాజీ మంత్రి కేటీఆర్ బావమరిది రాజ్ పాకాల విందుపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హాట్ కామెంట్స్ చేశారు. మంగళవారం మీడియాతో సీఎం రేవంత్‌రెడ్డి చిట్‌చాట్ చేశారు. మాకు దీపావళి అంటే చిచ్చు బుడ్లు.. వాళ్లకు మాత్రం సారా బుడ్లు' అని విమర్శించారు. దీపావళి దావత్ అలా చేస్తారని తమకు తెలియదని ఎద్దేవా చేశారు. ఏమీ చేయకపోతే రాజ్ పాకాల ఎందుకు పారిపోయారని ప్రశ్నించారు. ముందస్తు బెయిల్ ఎందుకు అడిగారని నిలదీశారు. ఇంటి దావత్‌లో క్యాసినో కాయిన్స్, విదేశీమద్యం ఎందుకని సీఎం రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. మూసీ పరివాహకంలో సమయం వచ్చినప్పుడు పాయాత్ర చేస్తా. అవసరమైతే వాడపల్లి నుంచి వికారాబాద్ వరకు పాదయాత్ర చేస్తా. భారాస అక్రమ సొమ్ముతో సామాజిక మాధ్యమాల్లో విష ప్రచారం చేస్తోంది. ఎంతో ఆలోచించి హైడ్రాను రంగంలోకి దించాం. హైడ్రాపై దేశమంతా తెలిసేలా భారాస ప్రచారం చేసింది. హైడ్రా వల్ల రియల్ ఎస్టేట్ పడిపోయిందనడం సరికాదు.. దేశ వ్యాప్తంగా రియల్ ఎస్టేట్ రంగంలో స్తబ్దత వచ్చింది.
సినిమాల్లో రాజమౌళి, వర్మ.. ఇద్దరిది వేర్వేరు స్టయిల్. రాజకీయాల్లో నా స్టైల్ నాది.. కేటీఆర్ స్టైల్ కేటీఆర్‌ది. రాజకీయంగా కేసీఆర్ పనైపోయింది. రూ. 7.50 లక్షల కోట్ల అప్పులు కేసీఆర్ మిగిల్చి వెళ్లారు. రుణమాఫీలో సాంకేతిక లోపాలు ఉన్నవి మాత్రమే ఆగాయి. 10 నెలల్లో 50వేల ఉద్యోగాలు ఇచ్చిన ఏకైక రాష్ట్రం తెలంగాణ. టీజీపీఎస్సీ నియామకాల్లో 90శాతం బీసీ, ఎస్సీ, ఎస్టీలకే. నాది చిన్నవయస్సు.. రాజకీయంగా ఇంకా భవిష్యత్తు ఉంది. అణచివేతతో ప్రజాగ్రహాన్ని మూటగట్టుకోలేను. అందరి విషయం లోనూ ప్రజాస్వామ్యబద్ధంగానే వ్యవహరిస్తాం అని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. ఫోన్ ట్యాపింగ్, కాళేశ్వరం, విద్యుత్ కొనుగోళ్లపై విచారణ జరుగుతోందని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. విచారణ విషయంలో కక్షసాధింపు ఉండదని తేల్చిచెప్పారు. దర్యాప్తు సంస్థల నివేదికల ఆధారంగానే చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు. రాజకీయంగా నష్టం జరిగినా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నామని అన్నారు. ప్రజలకు చేయాలనుకున్న మేలు చేసి తీరతామని సీఎం రేవంత్‌రెడ్డి ఉద్ఘాటించారు. మూసీపై ముందడుగే.. వెనకడుగు వేసేది లేదని స్పష్టం చేశారు. నిర్ణయం తీసుకునే ముందే వెయ్యిసార్లు ఆలోచిస్తామని అన్నారు. నిర్ణయం తీసుకున్నాక వెనక్కి తగ్గేదే లేదని తేల్చిచెప్పారు. నవంబర్ 1వ తేదీన మూసీ పునరుజ్జీవం ప్రాజెక్టు పనులు మొదలు పెడుతున్నట్లు సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. తొలుత బాపూఘాట్ నుంచి పనులు ప్రారంభించనున్నట్లు చెప్పారు. నవంబరులో ప్రాజెక్టు పనులకు టెండర్లు పిలుస్తామని చెప్పారు. ప్రాజెక్టు పనులపై ప్రతిపక్షాలతో చర్చలకు సిద్ధమన్నారు. త్వరలో అఖిలపక్ష సమావేశం నిర్వహించనున్నట్లు సీఎం తెలిపారు. భారాస నేతలు మూసీ పునరుజ్జీవంపై అభ్యంతరాలను తెలియజేయాలి. నన్ను కలవడానికి ఇబ్బంది అయితే మంత్రులు, అధికారులను కలిసి చెప్పొచ్చు. బాపూఘాట్ నుంచి వెనక్కి 21 కి.మీ అభివృద్ధి చేస్తాం. మల్లన్న సాగర్ నుంచి మూసీకి నీరు తరలిస్తాం. మల్లన్నసాగర్ నుంచి గోదావరి నీటి తరలింపునకు నవంబరులో టెండర్లు పిలుస్తాం. మూసీ అభివృద్ధి అధ్యయనానికి నగర ప్రజాప్రతినిధులను పంపుతాం. నగర ఎమ్మెల్యేలు, కార్పొరేటర్లను సియోల్‌కు పంపుతాం. మూసీ పునరుజ్జీవంపై కావాలనే చర్చకు తెరలేపాను. ఈ చర్చ కారణంగా ప్రజలకు అవగాహన కలిగింది. మూసీని బాగు చేసేవాడొకడు వచ్చాడని ప్రజలకు తెలిసింది. ఈ ప్రాజెక్టు ద్వారా పర్యాటకం అభివృద్ధి చెందుతుందని సిఎం రేవంత్
వివరించారు. మూసీ కోసం భూములిచ్చేవారికి వందశాతం సంతృప్తి చెందేలా ప్యాకేజీ ఇస్తాం. ప్రజలను కష్టపెట్టి భూములు తీసుకోబోం. .బాపూఘాట్ దగ్గర బ్రిడ్జి కం బ్యారేజీ నిర్మిస్తామని తెలిపారు. బాపూఘాట్ దగ్గర అభివృద్ధి కోసం ఆర్మీ స్థలం అడిగామని చెప్పారు. 15 రోజుల్లో ఎస్టీపీలకు టెండర్లు వేస్తామని తెలిపారు. మూసీ వెంట అంతర్జాతీయ వర్సిటీ, గాంధీ ఐడియాలజీ సెంటర్..రీక్రియేషన్ సెంటర్, నేచర్ క్యూర్ సెంటర్ ఏర్పాటు చేస్తామని సీఎం రేవంత్‌రెడ్డి వెల్లడించారు. మల్లన్న సాగర్ నుంచి గోదావరి జలాలను తెచ్చి గండిపేటలో పోస్తామని తెలిపారు. దీనికి సంబంధించి ట్రంక్ లైన్ కోసం నవంబర్ మొదటి వారంలో టెండర్లు పిలుస్తామని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. ప్రాజెక్టును ఎన్జీవోలు వ్యతిరేకిస్తే అర్థం ఉంది. పదేళ్లు అధికారంలో ఉన్న భారాస ఎందుకు వ్యతిరేకిస్తుందో అర్థం కావట్లేదు. కేటీఆర్ ప్రపంచస్థాయి మేధావిని అనుకుంటారు. మూసీని బాగు చేసే అంశంలో కేటీఆర్ తన ఆలోచనలు చెప్పొచ్చు. అంతర్జాతీయ అవగాహన ఉన్న ఆయనకు మూసీని ఎలా బాగు చేయాలో తెలియదా? ఈ ప్రాజెక్టుపై కేటీఆర్ నుంచి సలహాలు ఆహ్వానిస్తున్నా. కేటీఆర్, హరీశ్‌రావు, ఈటల తమ ప్రతిపాదనలు తెలపాలి. నేను ఫుట్‌బాల్ ప్లేయర్‌ని.. గేమ్ ప్లాన్‌పై నాకు స్పష్టత ఉంది. 55 కి.మీ మూసీ పునరుజ్జీవం పూర్తయితే అద్భుతనగరం ఆవిష్కృతమవుతుందని వివరించారు. ముఖ్యమంత్రి అవ్వాలనుకున్న నా కల నెరవేరింది. ముఖ్యమంత్రి పదవి కంటే పెద్ద కలలు నాకు వేరే ఏమీ లేవు...అందువల్ల వచ్చిన అవకాశంతో మంచి చేయాలన్న సంకల్పంతో ఉందుకు సాగుతున్నామని అన్నారు. కేసీఆర్ రాష్ట్రాన్ని అప్పులపాలు చేసినా.. నేను రుణమాఫీ చేశా. ప్రభుత్వ ఉద్యోగులకు ఒకటో తేదీన జీతాలు ఇస్తున్నాం. సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నాం..

# సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే విజయవంతంగా నిర్వహించాలి

## - రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రి మల్లు భట్టి విక్రమార్క

వరంగల్, అక్టోబర్ 29,(జర్నలిస్ట్ వార్త): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే విజయవంతంగా నిర్వహించాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రి భట్టి విక్రమార్క అన్నారు. మంగళవారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రి భట్టి విక్రమార్క మల్లు మధిర తహసిల్దార్ కార్యాలయం నుంచి సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పై రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి, ఇతర ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణపై సమీక్షించి సర్వే నిర్వహణకు తయారు చేసిన ప్రణాళిక, సర్వే ఉద్దేశం, జిల్లా స్థాయిలో కలెక్టర్ లు తీసుకోవాల్సిన చర్యలు మొదలగు అంశాలను ఉప ముఖ్యమంత్రి వివరించారు. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే (సామాజిక ,ఆర్థిక ,విద్య ,ఉపాధి, రాజకీయ, కుల సర్వే ) నిర్వహణ విధి విధానాలను క్యాబినెట్ సమావేశంలో చర్చించి ఆమోదించామని అన్నారు. ఈ సర్వేలో ప్రజల సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి రాజకీయ, కుల వివరాలను సేకరిస్తామని అన్నారు. ప్రజా ప్రభుత్వం ఉన్నతమైన ఆలోచనతో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే చేపడుతుందని, ఎస్సీ ఎస్టీ, బిసి ఇతర బలహీన వర్గాల అభ్యున్నతి కోసం వివిధ సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ అవకాశాల వారికి మెరుగుపరచడానికి తగిన ప్రణాళికలు తయారు చేసేందుకు ఈ సర్వే ఉపయోగిస్తామని ఉప ముఖ్యమంత్రి అన్నారు. ప్రజా ప్రభుత్వం చేపట్టే సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే లక్షల మంది జీవితాల్లో మార్పు తీసుకుని వస్తుందని, అధికారులు వివరాలను సేకరించే క్రమంలో జాగ్రత్తలు పాటించాలని అన్నారు. ప్రతి ఇంటి నుంచి వివరాలు సేకరణ జరగాలని, దానికి తగిన విధంగా ప్రణాళిక తయారు కావాలని అన్నారు. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే



నిర్వహణకు అవసరమైన ఎన్యుమరేటర్లు, సూపర్ వైజర్ లను గుర్తించి వారికి అవసరమైన శిక్షణ అందించాలని, గ్రామం మండల జిల్లా సాయి ప్రభుత్వ అధికారులను ఎంపిక చేయాలని, సి.ఆర్.పీ, గెస్ట్ టీచర్ల సేవలు తీసుకోవచ్చని అన్నారు. 150 కుటుంబాలకు ఒక ఎన్యుమరేటర్ ఉండేలా ఈబీ మ్యాప్ లను అప్ డేట్ చేయాలని, ఎన్యుమరేటర్ కు నిర్దిష్టమైన ఎన్యుమరేషన్ బ్లాక్ (ఈబీ) కేటాయించాలని, 10 ఈబీ బ్లాక్ లకు డేటా సేకరణ పర్యవేక్షణకు సూపర్వైజర్ ఉండాలని, సూపర్ వైజర్ 10% ఇండ్లను ర్యాండం గా ఎంచుకొని డేటా వివరాలు తనఖీ చేయాలని ఉప ముఖ్యమంత్రి తెలిపారు. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణకు ప్రతి మండలానికి ఒక జిల్లా స్థాయి అధికారులు నోడల్ అధికారిగా నియమించాలని, ఇలాంటి పెద్ద స్థాయి సర్వేలలో గత అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వాలని, ఎన్యుమరేటర్ సూపర్వైజర్ లకు అవసరమైన శిక్షణ అందించాలని అన్నారు.సర్వే నిర్వహణకు అవసరమైన ఫారంలు మార్గదర్శకాలు ముద్రణ స్టేషనరీ ఏర్పాట్లు చేయాలని, ఇండ్ల జాబితా చేపట్టాలని అన్నారు. సర్వే షెడ్యూల్ వివరాలు ప్రజలకు చేరేలా విస్తృతంగా ప్రచారం నిర్వహించాలని, నవంబర్ 6 నుంచి సర్వే ప్రారంభించాలని, సర్వే చేస్తున్న సమయంలో కుటుంబ సభ్యుల ఆధార్ కార్డు, రేషన్ కార్డు ధరణి పాస్ పుస్తకాలు కుటుంబం దగ్గర ఉంచుకునేలా ప్రచారం విరివిగా ప్రచారం చేయాలని అన్నారు.



సర్వే వివరాలను ఆన్ లైన్ లో నమోదు చేసేందుకు డాటా ఎంట్రీ ఆపరేటర్లను గుర్తించాలని అన్నారు. ఎన్యుమరేషన్ సమయంలో కుటుంబం యజమానికి వారి వద్ద నుంచి సేకరించే సమాచారం గోప్యంగా ఉంచబడుతుందని తెలియజేయాలని, నింపిన షెడ్యూల్ ఫారం లోని జాగ్రత్తగా భద్రపరచాలని, ఈ డేటా ఇతరులతో ఎట్టి పరిస్థితుల్లోనూ పంచుకోకూడదని తెలిపారు. రోజువారి సర్వే పూర్తి చేసిన జిల్లాల వారీగా ఏరోజుకారోజు సాయంత్రం 6 గంటలకు తెలియజేయాలని అన్నారు. సిద్దిపేట నుంచి పాల్గోన్న

### రాష్ట్ర బీసీ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ

సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణ చరిత్రలో నిలిచిపోయే ప్రక్రియ అవుతుందని అన్నారు. సర్వే నిర్వహణ పై శాసనసభ తీర్మానం ప్రవేశపెట్టి, క్యాబినెట్ లో ఆమోదం పొంది సంబంధిత ఉత్తర్వులు జారీ చేశామని అన్నారు. ప్రతి 150 కుటుంబాలకు ఒక ఎన్యుమరేటర్ సిద్ధం చేయాలని అన్నారు. సర్వే ప్రక్రియ పకడ్బందీగా అమలు చేయాలని అన్నారు. సూపర్వైజర్ లు సర్వే వివరాలు ఎప్పటికప్పుడు తనిఖీ చేస్తూ క్రాస్ చెక్ చేసుకోవాలని అన్నారు. సీఎస్ నుంచి క్షేత్రస్థాయి అధికారి వరకు సమన్వయంతో పని చేస్తూ, ఏ తప్పులు లేకుండా సర్వే నిర్వహించాలని, దేశానికే రోల్ మోడల్ గా ఉండే విధంగా మన పని తీరు ఉండాలని అన్నారు.

### రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి మాట్లాడుతూ

సర్వే నిర్వహణ షెడ్యూల్ ప్రజలకు తెలిసేలా విస్తృత ప్రచారం కల్పించాలని అన్నారు. సర్వే పూర్తి చేసిన ఇంటికీ స్టిక్కర్ అంటించాలని అన్నారు.

### రాష్ట్ర ఎక్సైజ్ శాఖమంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ

ఎన్యుమరేటర్ లతో ఇంటింటి సర్వే నిర్వహించడం ఎంత ముఖ్యమో, ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి డాటా ఎంట్రీ వివరాలను తప్పులు లేకుండా ఎంట్రీ చేయడం అంతే ముఖ్యమని అన్నారు. అనంతరం ధాన్యం కొనుగోలు పై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సమీక్షిస్తూ జిల్లాలలో నిర్దేశించుకున్న ప్రణాళిక ప్రకారం ధాన్యం కొనుగోలు కేంద్రాలను పూర్తి స్థాయిలో వెంటనే ప్రారంభించాలని మంత్రి ఆదేశించారు. జిల్లాలో వచ్చే దాన్యం దిగుబడి, అందుకు తగ్గట్టుగా గోదాం లను సిద్ధం చేసుకోవాలన్నారు. మిల్లింగ్ చార్జీలు గతంలో చాలా తక్కువగా ఉండేవని, వీటిని పెంచేందుకు క్యాబినెట్ సబ్ కమిటీ సిఫార్సు చేసిందని అన్నారు. ఇతర రాష్ట్రాల నుంచి మన కొనుగోలు కేంద్రాలకు ధాన్యం రాకుండా చూడాలని అన్నారు.

### సీఎస్ శాంతి కుమారి మాట్లాడుతూ

జిల్లా యంత్రాంగం సమన్వయంతో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు.జిల్లా కలెక్టర్ ల బాధ్యతలు స్పష్టంగా తెలియజేసామని, ఏ ఒక్క ఇల్లు మిస్ కాకుండా ఇండ్ల జాబితా ప్రక్రియ పూర్తి చేయాలని, షెడ్యూల్ రూపకల్పన, స్టీకర్, అవసరమైన సామాగ్రి సేకరణ పూర్తి చేయాలని ఆదేశించారు. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణకు అవసరమైన ఎన్యుమరేటర్లు, సూపర్ వైజర్, డేటా ఎంట్రీ ఆపరేటర్ నియామకం జరగాలని, వీరికి జిల్లా స్థాయిలో అవసరమైన శిక్షణ అందించాలని, ప్రజల వివరాలకు గొప్యం పాటించడంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల పై ఎన్యుమరేటర్లకు స్పష్టమైన ఆదేశాలు అందించాలని సీఎస్ సూచించారు.

### జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా దేవి అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ

ప్రభుత్వ ఆదేశాల మేరకు సమగ్ర ఇంటింటి సర్వేని పక్కాగా చేపట్టాలన్నారు. సర్వేకి వెళ్లే ఎన్యుమారేటర్ కి ఒక ఐడి కార్డు జారీ చేస్తామన్నారు. బుధవారం మండల స్థాయిలో ఎన్యుమారేటర్ లకు శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయాలన్నారు. ప్రభుత్వ నిర్దేశించే తుది ఫార్మాట్ కి అనుగుణంగా సర్వేలో వివరాలను సేకరించాలన్నారు. ఈ వీసీలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, డి ఆర్ ఓ విజయలక్ష్మి, ఆర్డీవోలు సత్యపాల్ రెడ్డి, జడ్పీ సీఈఓ రామిరెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి వెంకటరమణ, వివిధ శాఖలకు చెందిన జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# ఫిర్యాదులపై పోలీసులు తక్షణమే స్పందించాలి

## - వర్ధన్నపేట ఏసిపి అంబటి నర్సయ్య



రాయపర్తి, అక్టోబర్ 29,(జర్నలిస్ట్ వార్త): నేరఆరోపణతో వచ్చే ఫిర్యాదులపై పోలీసులు తక్షణమే స్పందించాలని వర్ధన్నపేట అంబటి నర్సయ్య అన్నారు. మంగళవారం రాయపర్తి మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సిబ్బందికి పోలీస్ శాఖ మంజూరు చేసిన కిట్ ఆర్టికల్స్ పరిశీలించారు. పోలీస్ స్టేషన్లో ఉన్న పెండింగి కేసులపై తీసుకుంటున్న చర్యలను అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్లో నిర్వహిస్తున్న పలురకాల రికార్డులను పరిశీంచారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ కు వచ్చే పిర్యాదు దారులపై సిబ్బంది మర్యాదపూర్వకంగా ప్రవర్తించాలని, సమస్యతో పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారులకు సమస్య పరిష్కారం అవుతుందనే నమ్మకాన్ని వారిలో కలిగించాలనీ అన్నారు. ప్రజలకు పోలీసులపై వున్న నమ్మకానికి తగ్గాటుగానే పోలీసులు నీజాయితీతో పనిచేయాలని అన్నారు. పోలీస్ శాఖ కీర్తి ప్రతిష్ట లకు భంగం కలిగించే విధంగా వ్యవహారిస్తే, చర్యలు తప్పవని ఏసిపి తెలిపారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట సీఐ శ్రీనివాసరావు, ఎస్ఐ శ్రవణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం



పర్వతగిరి, అక్టోబర్ 29,(జర్నలిస్ట్ వార్త): పర్వతగిరి మండలం వడ్లకొండ గ్రామానికి చెందిన కొంగ మల్లయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. సమాచారం తెలుసుకున్న వడ్లకొండ మాజీ సర్పంచ్ అమడగాని రాజు యాదవ్ వారి కుటుంబాన్ని సందర్శించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా వారికి 50 కేజీల బియ్యం ఆర్థిక సహాయం అందించి, చేయుటనిచ్చారు. అనంతరం ఇదే గ్రామానికి చెందిన పోతుగంటి వెంకటేశ్వర్లు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, 50 కేజీల బియ్యం ఆర్థిక సహాయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో కరిమిళ్ళ దుర్గారావు, జుట్టు కొండ కోటి, నాగన్న, బైరి వెంకన్న, దాడి సదానందం, మద్దిబోయిన రాజన్న, పాయిలి సత్తయ్య, ఎర్రం రమేష్, గుగ్రాల సదానందం, కొంగ కట్టమల్లు, సమ్మయ్య, కుడికాల సునీల్, కన్నె హరీష్, సతీష్, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణపై దృష్టి సారించాలి

## : జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా



**వరంగల్, అక్టోబర్ 29,(జర్నలిస్ట్ వార్త):** జిల్లాలో రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో రోడ్ల భవనాల శాఖ ఆధ్వర్యంలో కలెక్టర్ అధ్యక్షతన జిల్లా రోడ్డు భద్రత కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో రోడ్డు ప్రమాదాల కారణంగా ఏ ఒక్కరూ వైకల్యం బారిన పడకుండా, ప్రాణాలు కోల్పోకుండా ప్రమాదాలు జరగకుండా రోడ్డు భద్రతా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రోడ్డు సక్రమంగా లేకపోవడం, సైనేజ్బోర్డులు, అవసరమైన చోట స్పీడ్ బ్రేకర్ లు లేకపోవడం వల్ల అక్కడక్కడ ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. సంబంధిత ఇంజనీరింగ్ శాఖలు అలాంటి ప్రదేశాలను గుర్తించి వెంటనే అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణపై పోలీస్,రవాణా ప్రజలకు అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. పట్టణాలలో సరయిన పార్కింగ్ స్థలాలు లేక రోడ్లపైనే పార్కింగ్ చేసే చేస్తున్నారని, మున్సిపల్ అధికారులు పార్కింగ్ స్థలాలను గుర్తించాలన్నారు. గత సమావేశంలో గుర్తించిన 17 బ్లాక్ స్పార్ట్స్ పై తీసుకొన్న చర్యలపై సమీక్షించారు. గతంలో బ్లాక్ స్పాట్స్ ను గుర్తించిన 17 పనులలో 15 పనులు పూర్తి చేశారని మిగతా పనులు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. యువత ట్రిబుల్ బైక్ డ్రైవింగ్ చేస్తున్నారని, ఓవర్ టేక్ డ్రైవింగ్ చేయకుండా కళాశాలల విద్యార్థిని విద్యార్థులకు రోడ్ భద్రత, ప్రమాదాలు నివారించుటకు తీసుకోవాల్సిన చర్యలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. హైవే రోడ్ల పైన స్పీడ్ బ్రేకర్స్ అలాగే,మూల మలుపుల వద్ద హెచ్చరిక బోర్డ్స్ ఏర్పాటు చేయించాలని అన్నారు. టూ విల్లర్ పై వెళ్ళుటకు రోడ్లకు ఇరు వైపుల మార్క్స్ ను తరచూ పర్యవేక్షించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఫోర్త్ లైన్స్ రోడ్స్ ఉన్నచోట్ల ప్రజలకు ఇబ్బంది కలుగకుండా క్యాష్ బెరియర్స్ ఏర్పాటు చేయాలని అన్నారు. అలాగే రద్దీ ఎక్కువగా ఉన్న ప్రాంతాలలో వాహనాల వేగాన్ని నియంత్రించుటకు డబుల్స్ స్టిక్స్ ను ఏర్పాటు చేయాలని ఆర్ అండ్ బీ అధికారులకు సూచించారు. 18.సంవత్సరాల లోపు పిల్లల డ్రైవింగ్ చేయకుండా చూడాలని, హైవేలలో చీకటి వల్ల ప్రమాదాలు కలిగే అవకాశం ఉన్నందున సరైన లైటింగ్ ఉండేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అన్నారు

### డిసిపి రవీందర్ మాట్లాడుతూ

మామునుర్ ఎయిర్పోర్ట్ హైవే ప్రాంతంలో తరచుగా ప్రమాదాలు జరుగుతున్నందున స్పీడ్ బ్రేకర్లుతో పాటు సిసి కెమెరాలు ఏర్పాటు చేయాల్సిందిగా కోరారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేస్తూ రోడ్డు ప్రమాదాల నివారణకు కృషి చేయాలని అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి డిసిపి రవీందర్, ఆర్ అండ్ బి అధికారి జితేందర్ రెడ్డి, జిల్లా ట్రాన్స్పోర్ట్ అధికారి జైపాల్ రెడ్డి ,జిల్లా పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారి జ్ఞానేశ్వర్, నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా సతీష్, ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ రోడ్ సేఫ్టీ హైదరాబాద్ రవి, టిజిఆర్టీసీ డి ఎం మోహన్ రావు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**రాయపర్తి, అక్టోబర్ 29,(జర్నలిస్ట్ వార్త):** సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ముద్రబోయిన వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం మండలంలోని తిర్మలాయపల్లి గ్రామంలో మెడికల్ క్యాంపు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విష జ్వరాల బారిన పడకుండా, గ్రామ ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలి అన్నారు. అనంతరం వివిధ



అనారోగ్యలతో ఇబ్బందులు పడుతున్న రోగులకు ఉచిత మందులు పంపిణీ చేశారు. గ్రామస్తులు అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పల్లె డాక్టర్ శ్రావణి, గ్రామపంచాయతీ సెక్రటరీ సంతోష్, మండల బీసీ సెల్ అధ్యక్షులు మచ్చ కుమారస్వామి, మండల ఎస్సీసెల్ ఉపాధ్యక్షులు వశపాక రవి, గ్రామ ఎస్సీసెల్ అధ్యక్షులు వశపాక ఎల్లయ్య, మెరుగు రంజిత్ గౌడ్, కాంగ్రెస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# యువత తలచుకుంటే అద్భుతాలు

## రోజ్‌గార్ మేళా కార్యక్రమంలో కిషన్ రెడ్డి



హైదరాబాద్ అక్టోబర్ 29,(జర్నలిస్ట్ వార్త): యువతతో ఎన్నో అద్భుతాలు చేయవచ్చని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి పేర్కొన్నారు. వికసిత్ భారత్ దిశగా ముందుకెళ్తున్నామని, మరో 25 ఏళ్ల పాటు మనకు అమృత కాలమని తెలియజేశారు. వివిధ దేశాలలో యువత జనాభా తగ్గుతోందని, మన వద్ద పుష్కలంగా ఉన్నారని కేంద్ర మంత్రి తెలిపారు. హైదరాబాద్ నగరంలోని భారతీయ విద్యాభవన్ పాఠశాలలో రోజ్‌గార్ మేళా కార్యక్రమంలో కిషన్ రెడ్డి పాల్గొన్నారు. కేంద్ర ప్రభుత్వ విభాగాల్లో ఎంపికైన 155 మందికి నియామక పత్రాలు అందించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. శాంతిభద్రతలు సరిగా లేకుంటే దేశంలోకి పెట్టుబడులు రావని, తీవ్రవాదులను కఠినంగా శిక్షిస్తున్నామన్నారు. విద్యుత్ ఉత్పత్తి పెంచి అన్ని రంగాల్లో అభివృద్ధికి కృషి చేస్తున్నామని, విద్యుత్ కొరత లేకుండా చర్యలు తీసుకున్నామని, వ్యవసాయ విధానంలో పెను మార్పులు తీసుకొచ్చామన్నారు.

# ప్రజావాణికి 588 దరఖాస్తులు రాక



హైదరాబాద్అక్టోబర్ 29,(జర్నలిస్ట్ వార్త): మహాత్మా జ్యోతిబా పూలే ప్రజాభవన్ లో మంగళవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 588 దరఖాస్తులు అందాయి. మైనారిటీ వెల్ఫేర్ శాఖకు సంబంధించి 221, పంచాయతీ రాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ కు సంబంధించి 98, విద్యుత్ శాఖ కు సంబంధించి 84, రెవెన్యూ పరమైన సమస్యలకు సంబంధించి 55, ప్రవాసీ ప్రజావాణి ద్వారా 4, ఇతర శాఖలకు సంబంధించి 126, దరఖాస్తులు అందినట్లు అధికారులు తెలిపారు. రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డా.చిన్నారెడ్డి, ప్రజాపాలన ప్రత్యేక అధికారి శ్రీమతి దివ్య ఈ కార్యక్రమంలో పాల్గొన్ని దరఖాస్తులు స్వీకరించారు. ప్రజాభవన్ కు వచ్చిన వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.

# వనపర్తిలో నిర్వహించిన రైతాంగ, ప్రజా నిరసన సదస్సులో పాల్గొన్న మాజీ మంత్రి హరీష్ రావు



వనపర్తి అక్టోబర్ 29,(జర్నలిస్ట్ వార్త): ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ, పది వేల మంది స్వచ్ఛందంగా తరలి రావడం చూస్తే రేవంత్ రెడ్డి ప్రభుత్వం మీద రైతులు ఎంత ఆగ్రహంగా ఉన్నారనే దానికి నిదర్శనం కొత్త పథకాలు రాలేదు, పథకాలు బంద్ పెడుతున్నడుబతుకమ్మ చీరలు లేవు, కేసీఆర్ కిట్లు లేవు, చెరువుల్లో చేప పిల్లలు లేవు బీఆర్ఎస్ ప్రశ్నిస్తుంది కనుక ఆ మాత్రం అయినా చేస్తున్నరువరంగల్ డిక్లరేషన్‌లో అనేక హామీలు ఇచ్చారు. ఒక్కటైనా అమలు అవుతుం కేసీఆర్ వల్ల వలసల వనపర్తి వరికోతల వనపర్తి అయ్యింది ఇంజినీరింగ్ కాలేజీ, మెడికల్ కాలేజీ, నర్సింగ్ కాలేజ్ తెచ్చిండు వనపర్తిని సరస్వతి నిలయం చేసింది నిరంజన్ రెడ్డి ఈ కార్యక్రమంలో మాజీ మంత్రులు టిఆర్ఎస్ కార్యకర్ తలు అధిక సంఖ్యలో పాల్గొన్న విజయవంతం చేశారు.

# తెలంగాణ పోలీసులకు దీపావళి శుభవార్త

## సరెండర్ లీవ్‌ల బడ్జెట్ రూ.182.48 కోట్లు విడుదల

హైదరాబాద్ అక్టోబర్ 29,(జర్నలిస్ట్ వార్త): తెలంగాణ పోలీసులకు రాష్ట్ర ప్రభుత్వం దీపావళి శుభవార్త తెలిపింది. పోలీస్ సిబ్బందికి పెండింగ్‌లో ఉన్న సరెండర్ లీవ్‌ల బడ్జెట్ రూ.182.48 కోట్లను మంజూరు చేసింది. సిఎం రేవంత్ రెడ్డి, డిప్యూటి సిఎం భట్టిల ఆదేశాల మేరకు ఆర్థికశాఖ ఉత్తర్వులను జారీ చేసింది. ఎంతోకాలంగా పోలీస్ సిబ్బంది ఎదురుచూస్తున్న సరెండర్ లీవ్‌లకు సంబంధించిన బడ్జెట్‌ను విడుదల చేయడంపై పోలీస్ అధికారుల సంఘాలు హర్షం వ్యక్తం చేస్తున్నాయి. మిగిలిన బకాయిలను దశలవారీగా త్వరితగతిన మంజూరు చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తుంది. ఇంతకాలం పోలీసు సిబ్బందికి




సరెండర్ డబ్బులు సకాలంలో అందకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారు. ఆదివారాలు, సెలవులు, పండగలు... ఇతర ముఖ్యదినాల్లో సైతం పోలీసులు విధులు నిర్వహించాల్సి ఉంటుంది. గతేడాది జూలై, నవంబర్, ఈ ఏడాది జనవరికి సంబంధించిన డబ్బులు చాలా మంది పోలీసు సిబ్బందికి అందలేదు. నెలలో 30 రోజులూ డ్యూటీలో ఉండాల్సిందే. అందుకే వీరికి ప్రభుత్వం ప్రోత్సాహకంగా సరెండర్ లీవ్స్ పేరుతో ప్రోత్సాహకం అందిస్తోంది. దీనికి తోడు ఆరు నెలలుగా టీఏ, నాలుగేళ్లుగా డీఏలు చెల్లించకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో సరెండర్స్‌పై ఆశలు చిగురిస్తున్నాయి. తాజాగా ప్రభుత్వం నిధులు విడుదల చేయడంతో పోలీసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# దీపావళికి పూజలు చేయాలి... దావత్‌లు చేస్తారా

## తండ్రి బాటలోనే నడుస్తున్న కెటిఆర్ మూసీ పునరుద్దరణకు వ్యతిరేకం కాదు మీడియాతో కేంద్రమంత్రి బండి సంజయ్



విశాఖపట్నంఅక్టోబర్ 29,(జర్నలిస్ట్ వార్త): కేసీఆర్ కుటుంబంలో అంతా బూతులే మాట్లాడుతారని, కెసిఆర్ బాటలో ఇప్పుడు నడుస్తున్నాడని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు.వారిది బూతుపురాణం కుటుంబమని.. ఉదయం లేస్తే చాలు ఆ పార్టీ నేతలు అందరూ బూతులే మాట్లాడుతారని బండి సంజయ్ అన్నారు. వాళ్లు చేస్తే సంసారం మిగిలిన వాళ్ళు చేస్తే వ్యభిచారం అన్నట్టు మాట్లాడతారని మండిపడ్డారు. కేసీఆర్ తిట్టినట్లు బూతులు ఎవరు తిట్టలేదని.. తండ్రి లాగే కొడుకు కేటీఆర్ ప్రవర్తిస్తున్నారని అన్నారు. ఆ మేరకు మాజీ సీఎం కేసీఆర్ కుటుంబంపై బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. బూతులు తిట్టేవాడు నోటీసిస్తే దానికి విలువ ఉంటుందా. నేనెప్పుడూ తిట్టలేదు.. కేవలం విమర్శ మాత్రమే చేశాను. కేటీఆర్ పంపిన నోటీసుకు నేను సమాధానం కూడా ఇచ్చాను.. అంతేకాదు నోటీసుకు నోటీసు కూడా ఇచ్చానని తెలిపారు. అలాగే జన్వాడ ఫామ్ హౌస్ ఘటనకు సంబంధించి కేటీఆర్ చేసిన వ్యాఖ్యలపైనా కేంద్రమంత్రి విమర్శలు గుప్పించారు. ఫామ్ హౌస్‌లో దావతులు పెట్టడానికి సిగ్గుండాలని అన్నారు. దసరాకి దావతులు చేసుకుంటారు... దీపావళికి ఎవరైనా దావతులు చేసుకుంటారా. దీపావళికి దావతులు కాదు.. లక్ష్మీ పూజలు చేసుకోవాలని అంటూ హితవుపలికారు. తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీని నామరూపాలు లేకుండా చేస్తామన్నారు. పోలీసులు దాడి చేసినప్పుడు రాజ్ పాకాల పోలీసులు పక్కనే ఉన్నారని.. తర్వాత మాయమైపోయాడన్నారు. ఫామ్ హౌస్‌లో కేసీఆర్ కొడుకు కుటుంబ సభ్యులను తప్పించింది ఎవరని ప్రశ్నించారు. చివరికి కొండను తవ్వి ఎలుకను కూడా రేవంత్ సర్కార్ పట్టలేకపోయిందంటూ కేంద్రమంత్రి బండి సంజయ్ ఎద్దేవా చేశారు. తెలంగాణలో ఆర్ కే హెచ్ సర్కార్ నడుస్తోందని అంటే...రేవంత్, కేటీఆర్, హరీష్ రావు అంటూ వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్‌లో బావా బామ్మర్దుల పంచాయతీ నడుస్తోందన్నారు. కేసీఆర్ కొడుకుకి ట్విట్టర్ టిల్లు అని పేరు పెట్టినట్లు తెలిపారు. తెలంగాణలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు రెండూ ఒకటే అని అన్నారు. రేవంత్ రెడ్డి, కేసీఆర్ కొడుకు ఇద్దరూ ఒకటే అని.. తనకు భయపడి కేసీఆర్ కొడుకు నోటీసు ఇచ్చారన్నారు. పార్టీ నాయకులకు, కార్యకర్తలకు ఏమైనా అయితే కేసీఆర్ మాట్లాడరని.. జైలుకు వెళ్లినా స్పందించరన్నారు. కానీ కేసీఆర్ కొడుకు బావమరిదికి ఏమైనా అయితే మాత్రం.. డీజీపీతో మాట్లాడతారా అంటూ మండిపడ్డారు. కాంగ్రెస్‌ను, బీఆర్ఎస్‌ను ధీటుగా ఎదుర్కొనే పార్టీ కేవలం బీజేపీ మాత్రమే అని స్పష్టం చేశారు. అలాగే రేవంత్ సర్కార్‌పై బండి సంజయ్ నిప్పులు చెరిగారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలు అమలు చేయకపోతే మెడలు వంచుతామన్నారు. మూసీ ప్రక్షాళనకు తాము వ్యతిరేకం కాదని.. మూసీ పేరుతో పేదలు ఉసురు పోసుకుంటే ఊరుకోమని హెచ్చరించారు. ఈ విషయంలో కాంగ్రెస్ పార్టీని వెంటాడుతాం.. వేటాడుతామన్నారు. మంగళవారం విశాఖకు చేరుకున్న బండి సంజయ్ బీజేపీ ఫ్లోర్ లీడర్ విష్ణుకుమార్ రాజును పరామర్శించారు. ఇటీవల విష్ణుకుమార్ రాజు మోకాలి ఆపరేషన్ చేయించుకున్నారు. ఈ క్రమంలో ఉదయం ఆయన నివాసానికి చేరుకున్న బండి సంజయ్ ఆరోగ్య పరిస్థితిపై ఎలా ఉంది అని విష్ణు కుమార్ రాజును అడిగి తెలుసుకున్నారు.

# డ్రగ్స్ కేసులో కెటిఆర్‌ను ఇరికించేందుకు రేవంత్ రెడ్డి కుట్ర :పాడి కౌశిక్‌రెడ్డి



హైదరాబాద్ అక్టోబర్ 29,(జర్నలిస్ట్ వార్త): డ్రగ్స్ కేసులో తమ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్‌ను ఇరికించేందుకు రేవంత్ రెడ్డి కుట్ర చేశారని బిఆర్ఎస్ ఎంఎల్ఎ పాడి కౌశిక్ రెడ్డి ఆరోపించారు. నిజానికి ప్రభుత్వ టార్గెట్ రాజ్ పాకాల కాదని, కెటిఆర్ అని వెల్లడించారు. పార్టీ జరుగుతున్న ఫాంహౌస్‌కి కెటిఆర్ వస్తారని, అక్కడ ఆయనను డ్రగ్స్ కేసులో గాని, ఇంకేదైనా కేసులో గాని ఇరికిద్దామని చూశారని మండిపడ్డారు. కొద్దిరోజుల క్రితం కాంగ్రెస్ నేతలు తనపై కూడా ఇలాంటి కుట్రలకు పాల్పడ్డారని, తనను ట్రాప్ చేసే ప్రయత్నం చేశారని చెప్పారు. డ్రగ్స్ కేసులో తనను ఇరికించే ప్రయత్నం చేశారని అన్నారు. తాను ప్రైవేటు ఫంక్షన్‌కి వెళ్తే అక్కడికి డిఎస్‌పిలు, సిఐలు,కానిస్టేబుళ్లు వచ్చారని, అక్కడ డ్రగ్స్ పెట్టి కేసు నమోదు చేయాలని ప్రయత్నించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తన కారు చెకింగ్ చేస్తామని అంటే చెక్ చేసుకోమని చెప్పారని పేర్కొన్నారు. కౌశిక్ రెడ్డి మందు తాగడం అనే విషయం వాళ్లకు తెలియదని అన్నారు. పాడి కౌశిక్ రెడ్డిని ఇరికించకుండా ఎందుకు వదిలేశారని సిఎం ఇంటిలిజెన్స్ చీఫ్ శివధర్ రెడ్డిని తిట్టారని ఆరోపించారు. రేవంత్ రెడ్డి తన ఫోన్ ట్యాపింగ్ చేస్తున్నారని, తన ఇంటి చుట్టూ రోజు ఇంటిలిజెన్స్ వాళ్ళను పెడుతున్నారని పేర్కొన్నారు. ఇలాంటి కుతంత్రాలు ఎన్ని చేసినా.. భయపడేది లేదని కౌశిక్ రెడ్డి పేర్కొన్నారు.

# బండి సంజయ్ తాను కేంద్ర మంత్రినని మర్చిపోయినట్టున్నారు : జగదీశ్ రెడ్డి

## బండి సంజయ్... రేవంత్ రెడ్డికి సహాయమంత్రిలా వ్యవహరిస్తున్నారని విమర్శలు

## రేవంత్ రెడ్డిని కాపాడాలనే తాపత్రయమే కనిపిస్తోందని వ్యాఖ్య

## రాజ్ పాకాల ఫాంహౌస్‌లో పార్టీ చేసుకుంటే పోలీసులు తప్పుడు కేసు పెట్టారని మండిపాటు



హైదరాబాద్ అక్టోబర్ 29,(జర్నలిస్ట్ వార్త): బండి సంజయ్ ఈ మధ్యకాలంలో తాను కేంద్ర హోంశాఖ సహాయమంత్రిని అని, బీజేపీ నేతను అని మరిచిపోయి మాట్లాడుతున్నారని... కేవలం సీఎం రేవంత్ రెడ్డికి సహాయమంత్రిగా పని చేస్తున్నట్లుగా కనిపిస్తోందని మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... రేవంత్ రెడ్డిని కాపాడాలనే తాపత్రయం బండి సంజయ్‌లో ఎక్కువగా కనిపిస్తోందన్నారు. అదే సమయంలో కేటీఆర్ పై, బీఆర్ఎస్‌పై అక్కసు వెళ్లగక్కుతున్నట్లుగా కనిపిస్తోందన్నారు.వాస్తవానికి రెండు జాతీయ పార్టీలుగా బీజేపీ, కాంగ్రెస్ మధ్య వైరం ఉంటుందని, కానీ తెలంగాణలో మాత్రం ఈ రెండు పార్టీలు కలిసి పనిచేస్తున్నాయని విమర్శించారు. మేం (బీఆర్ఎస్) అధికారంలో ఉన్నప్పుడు అయితే ఈ రెండు పార్టీలు కలిసి పనిచేశాయంటే సరే అనుకోవచ్చు... కానీ ఇప్పుడు కూడా కలవడం ఏమిటన్నారు. ఢిల్లీలో మోదీకి, రాహుల్ గాంధీకి ప్రతిరోజూ యుద్ధం సాగుతోందని, కానీ తెలంగాణలో మాత్రం రేవంత్ రెడ్డిని కాపాడేందుకు బండి సంజయ్ ఉత్సాహపడుతున్నారని ఆరోపించారు. ఎంత మభ్యపెట్టాలని ప్రయత్నించినా... రేవంత్, బండి సంజయ్ కలిసి పనిచేస్తున్నారనే విషయాన్ని దాచలేరన్నారు. అవకాశం వచ్చిన ప్రతిసారి వారి ఐక్యతను నిరూపించుకుంటున్నారని ఎద్దేవా చేశారు. సీఎంను కాపాడేందుకు బండి సంజయ్ కరీంనగర్ కార్పోరేటర్ స్థాయికి దిగజారి మాట్లాడటం శోచనీయమన్నారు. బండి సంజయ్ తన స్థాయికి తగినట్లుగా మాట్లాడాలని హితవు పలికారు. బీఆర్ఎస్‌ను నామరూపాలు లేకుండా చేస్తామనడం ఏమిటని నిలదీశారు. ఆయన బీజేపీ పార్టీలో ఉన్నారా?లేక కాంగ్రెస్ పార్టీలో ఉన్నారా? ఆలోచించుకోవాలన్నారు. రాజ్ పాకాల ఫాంహౌస్‌లో పార్టీ చేసుకుంటే పోలీసులను ఉలిగొల్పి తప్పుడు కేసులు పెట్టారని మండిపడ్డారు.

# విద్యుత్ ఛార్జీల పెంపును ఈఆర్సీ తిరస్కరించింది... సంబరాలు చేయండి : కేటీఆర్




హైదరాబాద్ అక్టోబర్ 29,(జర్నలిస్ట్ వార్త): విద్యుత్ ఛార్జీల పెంపు ప్రతిపాదనను ఈఆర్సీ (విద్యుత్ నియంత్రణ మండలి) తిరస్కరించినందుకు గాను తెలంగాణవ్యాప్తంగా సంబరాలు జరపాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపునిచ్చారు. 10 నెలల కాలంలోనే రూ.18,500 కోట్ల విద్యుత్ ఛార్జీల పెంపునకు ప్రతిపాదనలను ప్రభుత్వం చేసిందని, కానీ ప్రధాన ప్రతిపక్షంగా వాటిని వ్యతిరేకించాలని పబ్లిక్ హియరింగ్‌లో పాల్గొని ఈఆర్సీని బీఆర్ఎస్ ఒప్పించగలిగిందన్నారు. తద్వారా ప్రజలపై రూ.18,500 కోట్లు భారం పడకుండా ఆపగలిగామని, ఇందుకు విజయసూచికగా సంబరాలు నిర్వహించాలన్నారు. జిల్లా కేంద్రాలు, నియోజకవర్గ కేంద్రాల్లో సంబరాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర చరిత్రలో ప్రధాన ప్రతిపక్షం వాదన విని ఛార్జీల పెంపు ప్రతిపాదనలను ఈఆర్సీ తిరస్కరించడం ఇదే మొదటిసారి అన్నారు.ప్రధాన ప్రతిపక్షంగా ప్రజల గొంతుకను వినిపించిన ఈ సందర్భం చారిత్రాత్మకమన్నారు. విద్యుత్ ఛార్జీలను అడ్డగోలుగా పెంచి ప్రజలపై భారం వేయాలని ప్రభుత్వం చూసిందని, ప్రధాన ప్రతిపక్షంగా మనం అడ్డుకున్నామన్నారు. ప్రజాభిప్రాయ సేకరణతో ఈఆర్సీని ఒప్పించినట్లు కేటీఆర్ తెలిపారు. ప్రజలపై భారీ విద్యుత్ భారం మోపకుండా ప్రజల పక్షాన నిలిచిన ఈఆర్సీకి కేటీఆర్ ధన్యవాదాలు తెలిపారు.



# సంక్రాంతి పోటీ నుంచి తండేల్ ఔట్

'కస్టడీ' సినిమా తర్వాత అక్కినేని నాగ చైతన్య నటిస్తోన్న కొత్త చిత్రం తండేల్. మెచ్చుటగా మూడోసారి దర్శకుడ చందూ మొండేటితో జత కట్టిన ఆయన ప్రస్తుతం ఆ సినిమా షూటింగ్‌లో బిజీగా ఉన్నాడు. సాయి పల్లవి రెండోసారి చైతూతో చేస్తుండగా దేవీ శ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్నాడు. ఈ సినిమాని పాన్ ఇండియా ప్రాజెక్ట్ రిలీజ్ చేయడానికి గీత ఆర్ట్స్ ప్లాన్ చేసింది. అయితే ఈ సినిమా విడుదల విషయంలో అనేక వార్తలు వినిపిస్తున్న సమయంలో ఈ చిత్ర దర్శకుడు ఓ సినిమా ట్రైలర్ రిలీజ్ ఈవెంట్‌లో తంగేల్ రిలీజ్‌పై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. జనవరికి తండేల్ సినిమా విడుదలకు సిద్ధంగా ఉంటుందని, మరో 10 రోజుల చిత్రీకరణ మాత్రమే మిగిలి ఉందని అన్నారు. ఈ డిసెంబర్ 25కి సినిమా రిలీజ్‌కు రెడీ కాదని స్పష్టం చేశారు. అయితే ఒకవేళ రామ్ చరణ్ సినిమా గేమ్ చేంజర్ విడుదల ఉందని ఉందని అల్లు అరవింద్, వెంకీ మామ సినిమా వస్తుందని చైతన్య ఆలోచిస్తే సంక్రాంతికి కూడా తండేల్ మూవీ రిలీజ్ ఉండదని అన్నారు. దీంతో ఇప్పుడు ఈ వ్యాఖ్యలు సోషల్ మీడియాలో బాగా వైరల్ అవుతున్నాయి. అక్కినేని ఫ్యామిలీకి ఎంతో కలిసొచ్చే సంక్రాంతికి తండేల్ సినిమా విడుదలపై అనుమానాలు రావడంతో సినిమా రిలీజ్ డేట్‌పై అప్డేట్ ఇవ్వాలంటూ నాగచైతన్య ఫ్యాన్స్ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఆ సినిమాలపైన ఉన్న శ్రద్ధ మీ సినిమా రిలీజ్‌పై లేదు అటూ చురకలు పెడుతునే సినిమా థియేటర్ రిలీజ్ ఏమొద్దు డైరెక్టు ఓటీటీ రిలీజ్ చేయడంటూ ఓ రేంజ్‌లో కామెంట్లు చేస్తున్నారు. ఇదిలాఉండగా.. ఇప్పటికే సంక్రాంతి పోటీలో నుంచి చిరంజీవి 'విశ్వంభరస తప్పుకోవడంతో రామ్ చరణ్ 'గేమ్ ఛేంజర్ విడుదలకు రెడీ అవుతుండగా, బాలయ్య, బాబీ సినిమా, మరోవైపు వెంకీ, అనిల్ రావిపూడి సినిమాలు బరిలో ఉన్నాయి.




# డిసెంబరు 20న విడుదల కానున్న 'శారీ'

## భారీగా ప్లాన్ చేసిన దర్శకుడు రాంగోపాల్ వర్మ

ప్రముఖ దర్శకుడు రాంగోపాల్ వర్మ డెన్ నుంచి వస్తున్న 'శారీ' చిత్రం డిసెంబరు 20న థియేటర్‌లో విడుదలకానుంది. ఈ మేరకు మేకర్స్ అధికారికంగా రిలీజ్ డేట్ వెల్లడించారు. ఇందులో యువనటి ఆరాధ్య దేవి హీరోయిన్‌గా నటించగా, సత్య యాదు హీరో. పలు వాస్తవిక సంఘటనల ఆధారంగా ఈ సైకలాజికల్ థ్రిల్లర్ మూవీగా రూపొందించారు. తమిళం, తెలుగు, హిందీ, మలయాళ భాషల్లో రూపొందిన ఈ చిత్రానికి గిరి కృష్ణ కమల్ దర్శకుడు. ఆర్జీవీ ఆర్వీ ప్రొడక్షన్స్ పతాకంపై నిర్మితమైంది. అతి ప్రేమ భయంకరంగా ఉంటుందనేది ఈ సినిమా మూల కథ. సోషల్ మీడియాలో జరిగే కొన్ని ఊహించని విషయాల వల్ల సమాజంతో పాటు వ్యక్తిగత జీవితంలో జరిగే మార్పులు ఇందులో ప్రధానంగా ప్రస్తావించారు. ఇందులో భయపెట్టే ప్రేమికుడి పాత్రలో సత్య యాదు నటించారు. %కాగా.. ఈ చిత్రంలో నటించిన ఆరాధ్య దేవి కేరళకు చెందిన వర్ధమాన నటి. గతంలో శ్రీలక్ష్మి అనే పేరుతో పరిశ్రమకు పరిచయమైంది. ఇన్‌స్టాగ్రామ్ ద్వారా ఎవరో తనకు ఫార్వార్డ్ చేసిన ఆరాధ్య రీల్స్ చూసి ఈమెను కనిపెట్టి కొత్త పేరు పెట్టి మరీ ఈ 'శారీ' చిత్రంలో హీరోయిన్‌గా రాంగోపాల్ వర్మ ఎంపిక చేయడం గమనార్హం. ఇప్పటికే విడుదలైన ఈ చిత్రం పోస్టర్లు ప్రేక్షకులను అమితంగా ఆకర్షించిన విషయం తెల్సిందే.

# రెండు పడవల మీద నీల్ ప్రయాణం

## సలార్.2 స్టార్ట్..మరోవైపు ఎన్టీఆర్‌తో



నీల్ రెండు పడవల మీద ప్రయాణం చేస్తున్నారు. త్వరలోనే ఆయన డార్లింగ్ సినిమా విషయంలో గుడ్ న్యూస్ చెప్పబోతున్నారు. ఈ ఏడాదే షూటింగ్ జరుగుతుందట.. అంటూ నిన్న మొన్నటిదాకా వైరల్ అయిన న్యూస్.. ఇప్పుడు నిజంగానే నిజమైంది. డార్లింగ్ బర్త్ డే రోజు కొబ్బరికాయ కొట్టేశారు నీల్.. సలార్2 ఇప్పుడు యమా స్పీడుగా జరుగుతోంది. ఇద్దరు ప్రాణ స్నేహితుల కథను సలార్ సీజ్ ఫైర్ చూపిస్తే, డార్లింగ్ బర్త్ డే రోజు కొబ్బరికాయ కొట్టేశారు నీల్.. సలార్2 ఇప్పుడు యమా స్పీడుగా జరుగుతోంది. ఇద్దరు ప్రాణ స్నేహితుల కథను సలార్ సీజ్ ఫైర్ చూపిస్తే, వారు బద్ధ శత్రువులుగా మారిన స్టోరీతో సెకండ్ పార్ట్ శౌర్యాంగపర్వం సిద్ధమవుతోంది. డార్లింగ్ పుట్టినరోజు సందర్భంగా కొబ్బరికాయ కొట్టేశారు మేకర్స్. సలార్2 ఆల్రెడీ స్టార్ట్ అయిపోయింది. వారు బద్ధ శత్రువులుగా మారిన స్టోరీతో సెకండ్ పార్ట్ శౌర్యాంగపర్వం సిద్ధమవుతోంది. డార్లింగ్ పుట్టినరోజు సందర్భంగా కొబ్బరికాయ కొట్టేశారు మేకర్స్. సలార్2 ఆల్రెడీ స్టార్ట్ అయిపోయింది. ఇదే స్పీడు కంటిన్యూ అయితే 2025 ఎండింగ్‌కి శౌర్యాంగపర్వం రిలీజ్ ప్లాన్ చేసినా ఆశ్చర్యపోనక్కర్లేదన్నది రెబల్ ఫ్యాన్స్ ని ఖుషీ చేస్తున్న న్యూస్. ఆ మధ్య కాస్త డల్‌గా సాగిన డార్లింగ్ కెరీర్‌లో ఊపు తెచ్చిన సినిమాగా సలార్ మీద స్పెషల్ ప్రేమ ఉంది రెబల్ ఆర్మీలో. ఇదే స్పీడు కంటిన్యూ అయితే 2025 ఎండింగ్‌కి శౌర్యాంగపర్వం రిలీజ్ ప్లాన్ చేసినా ఆశ్చర్యపోనక్కర్లేదన్నది రెబల్ ఫ్యాన్స్ ని ఖుషీ చేస్తున్న న్యూస్. ఆ మధ్య కాస్త డల్‌గా సాగిన డార్లింగ్ కెరీర్‌లో ఊపు తెచ్చిన సినిమాగా సలార్ మీద స్పెషల్ ప్రేమ ఉంది రెబల్ ఆర్మీలో. ఓ వైపు సలార్ సీక్వెల్ షూటింగ్ చేస్తూనే మరోవైపు ఫౌజీ చేస్తున్నారు ప్రభాస్. హను రాఘవపూడి డైరక్ట్ చేస్తున్న ఈ సినిమా మీద కూడా చాలా హోప్స్ ఉన్నాయి ఫ్యాన్స్ కి. ఓ వైపు సలార్ సీక్వెల్ షూటింగ్ చేస్తూనే మరోవైపు ఫౌజీ చేస్తున్నారు ప్రభాస్. హను రాఘవపూడి డైరక్ట్ చేస్తున్న ఈ సినిమా మీద కూడా చాలా హోప్స్ ఉన్నాయి ఫ్యాన్స్ కి. ఇటు కల్కి సీక్వెల్ న్యూ ఇయర్‌లో స్టార్ట్ అయ్యే సూచనలు బాగానే కనిపిస్తున్నాయి. సో బ్యాక్ టు బ్యాక్ మూడు సినిమాల షూటింగులు చేయాలంటే, డార్లింగ్ ఎన్ని షిఫ్టులు పనిచేయాలి? అని లెక్కలేసుకుంటున్నారు అభిమానులు.

# శ్రీముఖి అందం ముందు

## హీరోయిన్లు కూడా దిగదూడుపే



బుల్లితెరపై స్టార్ యాంకర్లలో శ్రీముఖి ఒకరు. ఈ అమ్మడి గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఓవైపు టీవీల్లో వరుసగా రియాల్టీ షోస్ చేస్తూనే.. మరోవైపు సినిమాల్లో కీలకపాత్రలు పోషిస్తుంది. స్టార్ యాంకర్ గా రాణిస్తున్న ఈ చిన్నదానికి మంచి ఫ్యాన్ ఫాలోయింగ్ ఉంది. స్టేజ్ అల్లరి.. చలాకీ తనంతో యాంకర్?గా తనకంటూ ప్రత్యేక ఇమేజ్ క్రియేట్ చేసుకుంది ఈ ముద్దుగుమ్మ. ఇక ఈ బ్యూటీకి సోషల్ మీడియాలో భారీగా ఫాలోయింగ్ ఉంటుంది.స్టార్ యాంకర్ గా రాణిస్తున్న ఈ చిన్నదానికి మంచి ఫ్యాన్ ఫాలోయింగ్ ఉంది. స్టేజ్ అల్లరి.. చలాకీ తనంతో యాంకర్?గా తనకంటూ ప్రత్యేక ఇమేజ్ క్రియేట్ చేసుకుంది ఈ ముద్దుగుమ్మ. ఇక ఈ బ్యూటీకి సోషల్ మీడియాలో భారీగా ఫాలోయింగ్ ఉంటుంది. టీవీ షోలతో ఫుల్ బిజీగా ఉంటున్న ఈ బ్యూటీ.. సినిమాల్లోనూ నటిస్తూ ఆకట్టుకుంటుంది. మొన్నామధ్య మెగాస్టార్ చిరంజీవి హీరోగా నటించిన భోళాశంకర్ సినిమాలో హీరోయిన్ ఫ్రెండ్ గా నటించి మెప్పించింది ఈ వయ్యారి భామ. టీవీ షోలతో ఫుల్ బిజీగా ఉంటున్న ఈ బ్యూటీ.. సినిమాల్లోనూ నటిస్తూ ఆకట్టుకుంటుంది మొన్నామధ్య మెగాస్టార్ చిరంజీవి హీరోగా నటించిన భోళాశంకర్ సినిమాలో హీరోయిన్ ఫ్రెండ్ గా నటించి మెప్పించింది ఈ వయ్యారి భామ. రోజూ నెట్టింట సందడి చేస్తూ అభిమానులను ఆకట్టుకుంటుంది. రీల్స్.. ఫన్నీ వీడియోస్ చేస్తూ ఫ్యాన్స్ కు టచ్ లో ఉంటుంది.ఈ అమ్మడు ఇన్ స్టాలో షేర్ చేసే ఫోటోలకు మంది క్రేజ్ ఉంటుంది. ఈ ఫోటోలకు వేలల్లో లైక్స్ , షేర్స్ ఉంటాయి. రోజూ నెట్టింట సందడి చేస్తూ అభిమానులను ఆకట్టుకుంటుంది. రీల్స్.. ఫన్నీ వీడియోస్ చేస్తూ ఫ్యాన్స్ కు టచ్ లో ఉంటుంది.ఈ అమ్మడు ఇన్ స్టాలో షేర్ చేసే ఫోటోలకు మంది క్రేజ్ ఉంటుంది. ఈ ఫోటోలకు వేలల్లో లైక్స్ , షేర్స్ ఉంటాయి.



# ఎస్ఎస్ఎంబీపై ఫస్ట్ అప్‌డేట్

## ఎడారిలో తిరుగుతున్న ఫొటో షేర్ చేసిన రాజమౌళి

దర్శకధీరుడు రాజమౌళి తన తాజా చిత్రం గురించి అప్డేట్ ఇచ్చారు. మహేశ్‌బాబు హీరోగా ఎస్.ఎస్.రాజమౌళి దర్శకత్వంలో ఓ యాక్షన్ అడ్వెంచర్ సినిమా పట్టాలెక్కనున్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం చిత్రబృందం దృష్టి అంతా ఈ చిత్రానికి సంబంధించిన ప్రీ ప్రొడక్షన్ పనులపైనే ఉంది. ప్రస్తుతం రామోజీ ఫిల్మ్‌సిటీలో ప్రీ ప్రొడక్షన్ వర్క్ జరుగుతోందని టాక్. అయితే ఈ చిత్రం గురించి ఇప్పటిదాకా ఏ విషయం అఫీషియల్‌గా బయటకు రాలేదు. తాజాగా దర్శకుడు రాజమౌళి ఓ అప్‌డేట్ ఇచ్చారు. సోషల్ మీడియా వేదికగా ఎడారి ప్రాంతంలో తిరుగుతున్న ఫొటో షేర్ చేసి 'కనుగొనడం కోసం తిరుగుతున్నా' అని క్యాప్షన్ పెట్టారు. దీంతో ఆయన మహేశ్ సినిమా కోసం లొకేషన్స్ సెర్చ్ చేస్తున్నట్లు అర్థమవుతోంది. త్వరలోనే అప్‌డేట్ షేర్ చేయాలని అభిమానులు కామెంట్లు పెడుతున్నారు. అయితే ఈ చిత్రంలో జంతువులు ఎక్కువగా కనిపిస్తాయి అని ఇటీవల జక్కన్న హింట్ ఇచ్చారు. తాజాగా ఆయన పోస్ట్ చేసిన ఫొటోలో జంతువుల గుంపు కనిపిస్తోంది. ప్రస్తుతం ఈ ఫొటో నెట్టింట వైరల్ అవుతోంది. కనీసం ఇలాగైనా అప్‌డేట్ ఇచ్చారంటూ అభిమానులు ఆనందిస్తున్నారు. ఎస్ఎస్ఎంబీ 29 వర్కింగ్ టైటిల్‌తో తెరకెక్కనున్న ఈ చిత్రంలో మహేశ్ సరికొత్త లుక్‌లో కనిపించనున్నారు. ఆ పాత్ర ఇప్పటికే సన్నద్ధమయ్యారు. ఈ ప్రాజెక్ట్ కోసం రాజమౌళి ఏఐ టెక్నాలజీని వినియోగించనున్నట్లు వార్త?ని వినిపించాయి. దీనికోసం ఆయన ప్రత్యేక శిక్షణ తీసుకుంటున్నట్లు తెగ వైరలైంది. సినిమాలోని కొన్ని పాత్రలు, జంతువుల కోసం ఆయన ఏఐ టెక్నాలజీని ఉపయోగించనున్నారని తెలుస్తోంది. అమెజాన్ అడవుల నేపథ్యంలో సాగే ఈ కథలో పలువురు విదేశీ నటులు కనిపించనున్నారు.




# రూ.200 కోట్ల బడ్జెట్‌తో లారెన్స్ సినిమా!

కొరియోగ్రాఫర్‌గా, నటుడిగా, దర్శకుడిగా అందరికి సుపరిచితుడైన లారెన్స్ రాఘవ 'కాలభైరవ'గా ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు. ఆయన హీరోగా నటిస్తున్న ఈ చిత్రానికి ఇంతకు ముందు రాక్షసుడు, ఖిలాడి చిత్రాలను తెరకెక్కించిన రమేష్ వర్మ దర్శకుడు. కోనేరు సత్యనారాయణ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. తెలుగు, తమిళ, హిందీ భాషల్లో రూపొందనున్న ఈ చిత్రాన్ని రూ.200 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్నట్టు చిత్ర యూనిట్ చెబుతోంది. యాక్షన్ అడ్వెంచరస్ మూవీగా రూపొందనున్న ఈ చిత్రం ఫస్ట్‌లుక్‌ను మేకర్స్ విడుదల చేశారు. త్వరలో చిత్రీకరణ ప్రారంభం కానున్న ఈ చిత్రాన్ని వచ్చే ఏడాది వేసవిలో విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు. కాంచన, గంగ, డ్యాన్స్ వంటి చిత్రాలతో నటుడిగా తన ప్రతిభను చాటుకున్న రాఘవ లారెన్స్ ఈ చిత్రంలో పూర్తి మాస్ పాత్రలో కనిపించనున్నాడు. ఈ చిత్రానికి సంబంధించిన మరిన్నివివరాలు త్వరలోనే తెలుస్తాయి.